

# స్వయం కృతం

"మిమ్మల్ని అయ్యగారు రమ్మన్నారు."

బియ్యంలో బెడ్డలు ఏరుతున్న విశాల తలఎత్తి చూసింది. గుమ్మంలో ప్రెసిడెంటుగారి నౌకరు భద్రయ్య నిలబడి ఉన్నాడు.

"ఎందుకూ?". . .

"ఏమోనమ్మా! నాకు తెలియదు! మీతో రమ్మనమని చెప్పమన్నారు. . ." అంతే. . . "వస్తానమ్మా!" అంటూ వెళ్లిపోయాడు భద్రయ్య. పూర్తిగా మైకంలో ఉన్నప్పుడుకూడా జాగ్రత్తగా మాట్లాడతాడు భద్రయ్య. సమితి ప్రెసిడెంటుగారికి భద్రయ్య "కుడిభుజమ"ని కొందరూ, "నమ్మినబంటు" అని మరికొందరు చెప్పుకుంటూంటారు. . .

గబగబా వంటపని పూర్తిచేసుకొని, బట్టలు మార్చుకొని గదికి తాళంవేసి ప్రెసిడెంటుగారి ఇంటికి బయలుదేరింది విశాల. . .

* * *

"నమస్కారమండీ!"

రెండు చేతులూ జోడించి నమస్కరించింది విశాల.

"ఆ. . . నీ కోసమే చూస్తున్నాము. . . రా. . . అలా కూర్చో. . ." సోఫాలో నిండుగా కూర్చొని హుందాగా చుట్ట కాలుస్తూ, పక్కనే ఉన్న మరో సోఫా విశాలకు చూపించాడు ప్రెసిడెంటు. . .

"బొత్తిగా కనిపించడం మానేశావే! కులాసాగా ఉంటున్నావా? ఉద్యోగం ఎలా ఉంది?" పైన తిరుగుతున్న ఫానుమీదికి చుట్టపొగ వదులుతూ ప్రశ్నించాడు, విశాల కూర్చున్న కొన్ని క్షణాలకు.

అసలు తను ప్రెసిడెంటుకు ఎందుకు కనిపించాలి? ఆ తన ఆరోగ్యం గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఆయనకు ఎందుకు కలగాలి? ఉద్యోగం ఎలా ఉన్న

(తరువాయి 13 వ పేజీలో)

# స్వయంకృతం

(7 వ పేజీ తరువాయి)

అందులోని కష్టనిష్ఠూరాలను ఎదుర్కోనేటందుకు సిద్ధపడేకదా తాను వచ్చింది.

"ఏమి జవాబు చెప్పాలో తెలియక బదులుగా "ఏదో కొంచెం కొత్తగా ఉంటుంది. . . అంతేనండి. ." అని అనగలిగింది విశాల.

"మొదట్లో అలాగే ఉంటుంది" చుట్టకొన నములుతూ వెకిలిగా నవ్వాడు ప్రెసిడెంటు.

ఇంతకీ తనను అంత అర్జంటుగా ఎందుకు రమ్మన్నట్టు? విశాల ఆలోచనలో పడింది. పనిచేసే కుర్రాడు కాబోలు. రెండు వెండిగ్లాసులతో కాఫీ తీసుకొని వచ్చి అక్కడ ఉన్న టీపాయ్‌మీద ఉంచాడు. ఒక గ్లాసు తాను తీసుకుంటూ "కాఫీ తీసుకో" అని విశాలను ఆదేశించాడు.

"నాకు అలవాటు లేదండీ!" విశాలకు కాఫీ అసలు అలవాటు లేకపోలేదు కానీ, ఆ సమయంలో తీసుకోవటం మాత్రం అలవాటు లేనిమాట వాస్తవం!

"ఆరో క్లాసులో గోపాలం అనే కుర్రాడున్నాడు తెలుసా" ఖాళీ అయిన కాఫీగ్లాసును టీపాయ్‌మీద ఉంచుతూ అసలు విషయానికి వచ్చాడు ప్రెసిడెంటు.

"తెలియకేమండీ? వాడు ఉత్త. . ."

"మొద్దు! ఎందుకూ పనికిరాడు, అసలు బడికికూడా సరిగా రాడు" అని అనబోతున్నావు! అంతేకదూ!" విశాల చెప్పబోతున్న విషయాల్ని తాను పూర్తిచేసి తన వాక్చాతుర్యానికి తానే మురిసిపోయాడు ప్రెసిడెంటు.

విశాల ఇంక ఏం మాట్లాడగలదు?. . . అయితే ప్రెసిడెంటుకూడా మళ్లీ ఏమీ మాట్లాడలేదు కొన్ని క్షణాలు 'టీపాయ్' మీద ఉన్న చిన్నరేకుపెట్టెలో నించి పుగాకు తీసి చుట్ట తయారుచేయటం ప్రారంభించాడు.

అధికారగర్వమూ, ధనమదమూ ఉన్నవాళ్లంటే అందుకే విశాలకు అసహ్యం. తమతో సమానులు కాకపోతేచాలు, ఎదటివాళ్లకు ఏ మాత్రం విలవ ఇవ్వరు. . . అంతా తమతో ఉందన్నట్టు పోజు పెడతారు. ఇక వాళ్లను ఏదైనా సహాయం అర్థిస్తే వరాలిచ్చే దేవుడికన్న మిన్న అయిపోతారు!

ఆ నిశ్శబ్దాన్ని భరించలేక ముళ్లపై కూర్చున్నట్టు బాధపడుతూంది విశాల. తాను వచ్చి అరగంటయినా అరకప్పు కాఫీతాగి అరంగుళాల చుట్ట కాల్చాడే కానీ అసలు సంగతి చెప్పనేలేదు ప్రెసిడెంటు. . .

"పరీక్షలు అవుతున్నాయికదూ!" అగ్నికి ఆహుతి కావటానికి తయారైన చుట్టను ఎగాదిగా చూస్తూ ప్రశ్నించాడు, ప్రెసిడెంటు.

"మరేనండీ! అప్పుడే నాలుగు పరీక్షలయినాయి." తన అసహనాన్ని పైకి కనపడనీయకుండా, మామూలు ధోరణిలో జవాబిచ్చింది విశాల.

"అవును! తెలిసింది. . ఈ పరీక్ష ప్యాసయితే గోపాలాన్ని వచ్చే సంవత్సరం టౌన్‌లోని హైస్కూలులో చేరుస్తారుట. నాయుడు పొద్దున్న వచినప్పుడు ఈ విషయం నా దగ్గిర కదలేశాడులే! నేను నీతో చెప్పి చేయిస్తానన్నాను. కొంచెం ఆ గోపాలం పాస్ అయ్యేలా

అన్యాయం, అక్రమం, అవినీతి అనే మాటలు బహుళంగా వినిపించ డానికి కారణం, వాటి పునాదులపై సమాజపు గోడలు లేవడమే. అధికారం, అహంకారం అలంకారా లుగా బ్రతికేవారు వాటిలోనే మునిగి తేలినా, వాటిని గర్హించే సామాన్యులు కొందరైనా ఉండ బట్టే, సమాజం పూర్తిగా కుళ్లిపోలే దనిపిస్తుంది.

చూడు! లేకపోతే నాయుడు నామీద పడి ఏడుస్తాడు. . ." చుట్ట వెలిగిస్తూ అన్నాడు ప్రెసిడెంటు.

'గోపాలం ఎలా పాసవుతాడు? అసలు ఈ నాయుడెవరు? గోపాలం ప్యాస్ కాకపోతే ఈయన మీద పడి ఏడవటమెందుకు? అయినా అర్థం లేకుండా, నాతో చెప్పి చేయిస్తానని ఆయనకు ఈఘన వాగ్దానం చేయటమేమిటి?. విద్య అంటే అర్థం తెలుసా వీళ్లకు? దానికి విలవ కట్టగలరా వీళ్లు! ఏమీరాని మూర్ఖుణ్ణి ప్యాస్ చేయటమంటే డబ్బిచ్చి ఓట్లు కొనుక్కోవటం అనుకున్నారు కాబోలు. . .' ఆలోచిస్తున్న విశాల.

"ఏమంటావ్" అన్న ప్రెసిడెంటు పిలుపుతో వాస్తవానికి వచ్చి

"గోపాలం సంగతి మీకు తెలియనిదేముంది?" అని మాత్రం అనగలిగింది.

"తెలుసు కనకనే నిన్ను పిలిచి చెప్పవలసి వచ్చింది. వాడు సుబ్బరంగా చదివి పాస్‌మార్కులు తెచ్చుకునే వాడయితే నీకు చెప్పవలసిన అవసరం ఏముంటుంది?"

"అసలు మొన్నటి లెక్కలపరీక్షకు అతను హాజరు కాలేదండీ!"

"అందుకనే అతన్ని రేపు ఉదయం మీ ఇంటికి పంపిస్తున్నాను. ఆ పేపరు ఏదో నువ్వే దగ్గిరుండి వ్రాయించి ఆ నాలుగు మార్కులు వేసేస్తే, తీరి పోతుంది."

'ప్రభుత్వం ఇలాటి పరీక్షలు ప్రవేశపెడితే ఎంత బాగుణ్ను? ఏమో! ఆ రోజులు మాత్రం రావని గారంటీ ఏది? అతన్ని తన ఇంటికి పంపుతున్నాడట. తాను దగ్గిరుండి పేపరు వ్రాయించాలట! ఏమిటీ మనిషి? ఎవరిచ్చారు అతనికీ అధికారం?' . . .

"అసలు అతనికి అటెండెన్సు సరిపోలేదు. దానికి తోడు అన్ని సబ్జెక్టులలోనూ" ఎలాగయినా తప్పించు కోవాలని చూస్తూంది విశాల.

"నిజమే మరి! ఏదో ఈ ఏటికి పైకి తోసేస్తే, వచ్చే సంవత్సరం అసలీ స్కూలునుండే పోతాడు కదా. . . అయినా ఉద్యోగం అంటే ఇలాటి మొహమాటాలుంటూనే ఉంటాయి. అన్నింటికీ రూలు అంటే అసలు మనం ఉద్యోగాలు చేయలేం. . . పైగా నాయుడు మనకు కావలిసిన మనిషి! చెప్పకూడదు

## జె. రామచంద్రమూర్తి

కానీ అతను మనకు ఎదురుతిరిగాడంటే, ప్రెసిడెంటు గిరీ అవతల పార్టీకి పోతుంది. . . మొత్తం మన సమితిలో ఉన్న పదమూడు పంచాయతీలలోనూ ఇప్పుడు నా పక్షాన ఏడున్నాయ్! ఈ ఏడింటిలో ఏ ఒక్కడు మనకు ఎదురు తిరిగినా. . ." 'ఆ చెడ్డమాట తానెందు కనుకోవాలి?' అని కాబోలు. చెప్పకుండా చెప్పినట్టు విచిత్రంగా నవ్వాడు ప్రెసిడెంటు. పైపెచ్చు "ఈ రాజకీయాలన్నీ ఆడదానివి, నీ కేం తెలుస్తాయ్?" అన్నాడు.

ఇవేనా రాజకీయాలంటే? పైగా తాను ఆడది కనక అర్థం కావట. . . ఇలాటి రాజకీయాలు మగవారిసొత్తు కాబోలు! పైగా అన్నీ రూలుప్రకారం చేయాలంటే అసలు ఉద్యోగం చెయ్యలేమట! అంటే తా నీ పని చెయ్యకపోతే ఉద్యోగంనుండి తీసేస్తానని బెదిరిస్తున్నాడన్నమాట!

ఏం మాట్లాడాలో తెలియక "వస్తానండీ!" అంటూ లేచింది విశాల.

"నాకు ఏ మాటా చెప్పావు కాదు."

'ఏదో ఒకటి చెప్పి మరీ వెళ్లు' అని ఆదేశించినట్టు న్నాయి ప్రెసిడెంటు మాటలు.

"ప్రయత్నిస్తానులెండి" అని మాత్రం అనగలిగింది విశాల.

• • •

ఆ రాత్రి విశాలకు నిద్ర పట్టనే లేదు. ఎంత ప్రయత్నించినా ఆలోచనలు ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసి, నిద్రకు దూరం చేశాయి.

విశాల పుట్టిన నాలుగు సంవత్సరాలకే ఆమె తండ్రి స్వర్గస్థుడైనాడు. ఒక్కగానొక్క కూతుర్ని పెంచి పెద్దచేసి, ఉన్న ఊళ్లో హైస్కూలుండటం వల్లనైతేనేమి చదువుమీద శ్రద్ధ చూపటంవల్లనైతే నేమి విశాలకు స్కూలుఫైనలు వరకూ చెప్పించింది తల్లి శాంతమ్మ. ఆ తరవాత పెద్దవాళ్ల సలహామీద పట్నంలోని ట్రైనింగుస్కూలులో చేర్పించి సెకండరీ గ్రేడు ట్రైనింగుకూడా పూర్తి చేయించింది. తన చదువుకోసం తనతల్లి ఎంతో కష్టపడి మిషన్ కుడుతూ సంపాదించటం చూసి చాలా బాధ పడేది విశాల. అందుకే ట్రైనింగు ప్యాస్ కాగానే 'ఉద్యోగం' చేస్తానని పట్టు పట్టింది. ఆ విధంగానైనా తన తల్లికి కాస్త విశ్రాంతి కలుగుతుందని ఆమె ఉద్దేశ్యం. కానీ కూతురు ఉద్యోగం చేయటం శాంతమ్మకు ఏ మాత్రం ఇష్టం లేదు. మిలటరీలో ఉంటున్న తన ఒక్కగానొక్క తమ్ముడు శేషగిరిని, అర్జంటుగా రమ్మని మని ఉత్తరం వ్రాసింది. శేషగిరి అనాకారి కాడు. మంచి ముహూర్తం చూసి విశాలను శేషగిరికిచ్చి తన బరువుబాధ్యతలను తీర్చుకోవాలనే తలంపుతో

ఆ విషయం ప్రస్తావించేందుకై శేషగిరిని రమ్మనమని ఉత్తరం వ్రాసింది శాంతమ్మ. అదేదో తేల్చుకోవాలనే తలంపుతోనే శేషగిరికూడా వచ్చాడు. కానీ చదువు కున్నందుకు కొంత కాలమైనా ఉద్యోగం చేస్తానని పట్టుబట్టింది విశాల. ఉద్యోగం చేసి సంపాదించటంలో ఏదో ఆధిక్యం ఉందని ఆమె ఉద్దేశ్యం. శేషగిరికూడా కొంత కాలం వ్యవధి ఇవ్వటానికి సుముఖత తెలియ జేశాడు.


అందుకనే టీచర్ ఉద్యోగం కోసం పడు

విస్మయజనక విజయము

నేషనల్ ఎక్కో

సిలికోన్ 321

ఘనస్థితి సాంకేతిక పరిజ్ఞానములో ఉచ్ఛస్థాయి నందుకున్న నవీన 2-బ్యాండ్ల సెట్టు




విశిష్టమైన సదుపాయములు.
* నేషనల్ ఎక్కో సిలికోన 321 మిక్కిలి నవీనమైన లాక్‌ఫిట్ ఇపోక్సి, సిలికోన్ ప్లేనార్ ట్రాన్సిస్టర్లను ఉపయోగించుచున్నారు
* ఇది ఇటువంటి వాటిలో అత్యంత తక్కువ ఖర్చును కలిగించే సెట్, ఎందుచేతననగా లో బ్యాటరీ డ్రెయిన్ అమరిక గలదు.
* 500 mW కు మించిన కలతలేని శక్తి ప్రసారంగలది లో బ్యాటరీ డ్రెయిన్‌తో గూడిన సాటిలేని సులక్షణం.
* స్పష్టమైన శబ్దగ్రహణం, తగ్గు ధ్వని లెవెల్, మరియు విశిష్ట ఫ్రీక్వెన్సీ రెస్పాన్సు నిస్తుంది.
* ఇది నమ్మకమైనది—ఎక్కువ కాలము నిరాటంకంగా విశ్వసనీయంగా పనిచేయునట్లు నిర్మించబడింది.

ధర. రూ. 235
(ఎక్సైజ్ పన్ను సహా- పన్నులు అదనం)

GRA జనరల్ రేడియో అండ్ అప్లైయన్సస్
ఎ డివిషన్ ఆఫ్ ది నేషనల్ ఎక్కో రేడియో అండ్ ఎంజినీరింగ్ కం. లి.,
బొంబాయి - కలకత్తా - మద్రాస్ - ఢిల్లీ - బెంగుళూరు - సికింద్రాబాద్ - పాట్నా - ఎర్నాకుళమ్.

పనిచేయుటలో నేషనల్ ఎక్కో సిలికోన్ 321కు వేరే సాటి లేదు.

NE. 270 TL

ప్రెసిడెంటుగారిని ఆశ్రయించింది విశాల. నిజానికి ఆ సమయంలో ఏ స్కూలులోనూ టీచర్ ఉద్యోగాలు ఖాళీ లేకపోయినా, అక్కడికి నాలుగైదు మైళ్ల దూరంలో ఉన్న ఒక పల్లెలోని సింగిల్‌టీచర్‌స్కూలు నొకదాన్ని, అమాంతంగా అప్పర్‌ప్రైమరీస్కూలుగా మార్చేసి, విశాలకు ఉద్యోగాన్ని కల్పించాడు ఆయన. అంతేకాకుండా ఆమెను ఆ స్కూలుకి ప్రధానోపాధ్యాయినిగాకూడా చేశాడు. కారణం, అంతకుముందున్న టీచరు హైయ్యర్‌గ్రేడు కావటమే! ప్రెసిడెంటు చేసింది మహోపకారంగా భావించింది విశాల. తన జీవితానికి ఒక అర్థాన్ని కలిగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలుపుకుంది, అప్పుడు!

తన భావిజీవితానికి బాట చూపించిన ప్రెసిడెంటు ఈ నాడు తన నీ పని చేయమని ఆదేశించాడు. అంతటి హక్కు ఆయనకు ఉండవచ్చు, లేకపోవచ్చు. అది అప్రస్తుతం! కానీ తాను ప్రయత్నిస్తానన్నది!

* * *

నిజానికి విశాల ప్రయత్నించింది. గోపాలం అనే సదరు నాయుడుగారి పుత్రుడు అసలు జరిగిన ఆరు పరీక్షలకు, మూడింటికి మాత్రమే హాజరయ్యాడు. హాజరయిన మూడింటిలోనూ, ఒక పరీక్షలో ఒక ప్రశ్నకు రెండవ పరీక్షలో రెండవ ప్రశ్నకు మాత్రమే జవాబులు వ్రాసి, మూడవ పరీక్షకు అనవసరంగా వచ్చినందుకు అరగంట సేపు విహరించి, చివరకు ఏమీ వ్రాయకుండానే ఇంటికి వెళ్లిపోయాడు.. అటువంటి గోపాలం భవిష్యత్తును పూర్తిగా మార్చటం విశాలకు అసాధ్యమే అయింది. అంతవరకూ కాలరెత్తుకొని తిరుగుతూ "పరీక్షలో పాస్ కావటం తప్పదు" అని దారినపోయేవాళ్లందరినీ పిలిచి మరీ చెప్పుకుంటున్న గోపాలం ఫలితాన్ని చూసి తన తండ్రి దగ్గిరికి పరిగెత్తుకొని వెళ్లాడు. ఆ వెంటనే నాయుడు హుటాహుటిని ప్రెసిడెంటు దగ్గిరికి వెళ్లాడు. "ఏమిటీ అన్యాయం?" అని నిలదీసి అడిగాడు.

అందుకు ప్రెసిడెంటు, ముందు కొంచెం ఆశ్చర్యపడి, తరవాత జరగవలసినదాన్ని గురించి తీవ్రంగా ఆలోచించాడు.

* * *

వేసవి సెలవలు అయిపోయి మరో నాలుగు రోజులలో బడి తీస్తారనగా, విశాలకు ఒక కవరు వచ్చింది పోస్టులో! దానిమీద ఉన్న సమితి ఆఫీసువారి ముద్ర చూసి బహుశా తనను ఉద్యోగం నుండి తొలగించినట్టుగా వచ్చిన తాఖీదేమోనని ఊహించింది విశాల. కానీ తన అదృష్టంకొద్దీ అంతపని జరగలేదు. అక్కడకు మరో ఇరవై మైళ్ల దూరంలో ఉన్నబడికి ట్రాన్స్‌ఫర్ చేసినట్టుగా వచ్చిన ఆర్డరు అది!. . . ఆ ఊరు బొత్తిగా అడివిలా ఉంటుంది. వానలు వస్తే ఆ ఊరికీ చుట్టుపట్ల ఉన్న గ్రామాలకూ సంబంధాలుండవు. ఆ ఊరి జనాభా అంతా కలిపి నూటయాభై మంది ఉంటే, అందులో బడివయస్సు పిల్లలు సుమారు ఇరవై నలుగురు. . . పోతే బడిలోకి బలవంతంగా వచ్చేవాళ్లు పది హేను మంది. అసలు ఆ బడి అంతకు ముందు సంవత్సరమే కొత్తగా శాంక్షన్ అయింది అక్కడ! అంతవరకూ పనిచేసిన పంతులమ్మ మెటర్నిటీసెలవు పెట్టటంవల్ల, ఆ ఖాళీలో విశాలను నియమించారు.

## పాఠకుల ప్రశ్నలకు

# జయలలిత జవాబులు

ప్రసిద్ధ నటీమణి కుమారి జయలలిత ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక పాఠకుల ప్రశ్నలకు ఇకమీద త్వరలో సమాధానాలు ఇస్తారు. ప్రశ్నలు పూర్తిగా సినిమా రంగానికి సంబంధించినవై ఉండాలి. ప్రశ్నలను, ప్రశ్నావళి C/o ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు–2, చిరునామాకు పంపగోరుతున్నాము.

—ఎడిటర్

ఏజెన్సీప్రాంతంలో ఉన్న ఆ బడికి వెళ్లి అవస్థపడవద్దనీ, ఉద్యోగం వదిలేసి సుఖంగా పెళ్లి చేసుకోమనీ, మరోసారి హెచ్చరించింది శాంతమ్మ. కానీ విశాల అందుకు అంగీకరించలేదు.

* * *

ఆ రోజు స్కూలు ఇనస్పెక్షను!

చీకటితోటే లేచి, పనులు పూర్తి చేసుకొని, పిల్లలనందర్నికూడా తీసుకరావటానికి బయలుదేరింది విశాల. కనీసం పదిహేను మంది పిల్లలయినా రాకపోతే బడి ఎత్తేస్తారు. అందుకే విశాల తాపత్రయమంతాను! తాను పిల్లల్ని తీసుకొని బడిలోకి వచ్చేటప్పటికి ఇనస్పెక్టరుగారు వచ్చి కుర్చీలో కూర్చొని ఉన్నారు. విశాల ముందు కంగారుపడి, తరవాత సంబాళించుకొని ఆయనకు నమస్కరించింది. . . బదులుగా ఆయన తల అయినా ఎత్తకుండా "ఊ" అంటూ మూలిగాడు. ఉన్న పదిమంది పిల్లలకు అటెండెన్సు తీసుకున్న తరవాత, నాలుగో తరగతి పిల్లలు నలుగురికీ ఒక పాఠం చెప్పింది. ఇనస్పెక్టరుగారు ఏవేవో ప్రశ్నలు వేశారు. పిల్లలు జవాబులు సరిగా చెప్పలేని మాట వాస్తవమే. మళ్లీ ఒకసారి "ఊ" అంటూ మూలిగాడు ఆయన పది గంటలు దాటగానే పిల్లల్ని ఇళ్లకు పంపి, తానుకూడా ఇంటికి బయలుదేరింది విశాల. ఆ మధ్యాహ్నంకూడా ఇనస్పెక్షన్ ఉన్నందువల్ల సదరు ఇనస్పెక్టరుగారు ఆ బడిలోనే మకాం వేశారు ఆ పూటకి! ఆయన వెంటవచ్చిన జవానును ఇంటికి తీసుకవెళ్లి, క్యారియర్‌తో భోజనం పంపించింది విశాల. మరో గంటకు ఖాళీ అయిన క్యారియర్‌ను తీసుకొని వచ్చాడు జవాను.

"భోజనం బాగుందన్నారు అయ్యగారు" అన్నాడు అక్కడ ఉన్న గడపమీద కూర్చుంటూ. విశాల బదులు చెప్పలేదు.

"ఈ మధ్య అయ్యగారు హోటల్‌భోజనంతో విసుగెత్తి పోయి ఉన్నారేమో, మీ చేతి వంట అమృతంలా ఉందని మురిసిపోయారు" మళ్లీ అన్నాడు జవాను.

విశాల లోపలికి వెళ్లి తన పెట్టెలోనించి రెండు రూపాయలు తీసుకు వచ్చి జవాను చేతిలో పెట్టింది.

"మా మామూలు అయిదు రూపాయలండి." నిర్మొహమాటంగా అన్నాడు జవాను రెండు రూపాయలను తీసుకొని చొక్కాజేబులో పెట్టుకుంటూ.

"మరి మీ అయ్యగారి మామూలు ఎంతేమిటి?" మరో మూడు రూపాయలు తెచ్చి జవానుకిస్తూ ప్రశ్నించింది. ఆమె ప్రశ్నకు గలగలా నవ్వాడు జవాను.

"ఆయన పంతులమ్మల దగ్గిర మామూళ్లు డబ్బురూపేణా తీసుకోరు" అతని నవ్వులో వెకిలితనం గోచరించింది.

"స్కూలు ఎలా ఉందన్నారు?" ఏదో ఒకటి మాట్లాడాలనే తలంపుతో, అడిగింది విశాల.

"చెప్పకూడదు కానీ స్కూలు చూసి అయ్యగారు మండిపడ్డారు. స్ట్రెంగ్తు లేదనీ, టీచింగ్ బాగాలేదనీ, స్కూలుఆవరణ సుబ్బరంగా లేదనీ, టైముకి బడి తెరవలేదనీ చెడామడా రాసేశారనుకోండి!" చొక్కా జేబులోంచి బీడీ తీసి వెలిగించాడు జవాను.

"మీరు వెంటనే వెళ్లి అయ్యగారిని బతిమాలుకోండి. మీ బోటి ఆడవాళ్లు బతిమాలితే చాలు. అయ్యగారు హుషారయిపోతారు. . . లేకపోతే మీ ఉద్యోగానికే ముప్పు రాగలదు. . . అసలే టెన్ పెర్సెంటు కట్టు అంటున్నది ప్రభుత్వం! ఇప్పుడే అయ్యగారు భోజనం ముగించుకుని కూర్చున్నారు. మళ్లీ రెండు గంటలయితే పిల్లలు వచ్చేస్తారు. వెంటనే వెళ్లి వారిని కలుసుకోండి. కాస్త ఖుషీ చేశారంటే చాలు, మీ స్కూలు బ్రహ్మాండంగా ఉందని వ్రాస్తారు. లేకపోతే మీ ఇష్టం" అంటూ లేచాడు జవాను. విశాలకు మతి పోయింది. వాడి మాటలన్నీ ఎలా వినగలిగిందో ఆమెకే తెలియదు. . .

మధ్యాహ్నం రెండు గంటలయినా బడికివెళ్లలేదు విశాల. . . ఇనస్పెక్టరుగారి జవాను వచ్చి, "అయ్యగారు మండిపడుతున్నారు. రెండు గంటలయినా రానందుకు! మీరు త్వరగా రాకపోతే ప్రమాదం!" అన్నాడు కంగారు పడుతూ.

తనకు జ్వరం తగిలిందనీ, బడికి రావటం వీలుపడదనీ, కావాలంటే తన ఇష్టం వచ్చినట్లు వ్రాసుకోమనీ జవాబు చెప్పింది విశాల. బిక్కమొఖం వేసుకొని జవాను వెనుతిరిగాడు.

ఆ మరునాడే తన ఉద్యోగానికి రాజీనామాపత్రం వ్రాసి పంపింది విశాల. . . ఆ మరునాడు శేషగిరిని అర్జంటుగా రమ్మనమని ఉత్తరం వ్రాసింది శాంతమ్మ. ★